# “71st Vana Mahothsavam Programme” Conducted at Dravidian University

## ద్రావిడ విశ్వవిద్యాలయంలో “వన మహోత్సవం”

తేది:22.07.2020

రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు ద్రావిడ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో వన మహోత్సవాన్ని నిర్వహించారు. బుధవారం వర్శిటీ ఇన్‌చార్జ్ వైస్–ఛాన్సలర్ ఆచార్య టి.అనురాధ, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.సుశీల మొక్కలను నాటి వన మహోత్సవాన్ని ప్రారంభించారు. వర్శిటీ టీచింగ్ క్వార్టర్స్ వెనుకవైపు ఉన్న ఖాళీ ప్రదేశంలో భారీ ఎత్తున వివిధ రకాల మొక్కలను నాటారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వాతావరణ సమతుల్యత.. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం 20 కోట్ల మొక్కలను నాటే బృహత్తర కార్యక్రమంలో భాగంగా ద్రావిడ విశ్వవిద్యాలయంలో వన మహోత్సవాన్ని నిర్వహించినట్లు తెలిపారు. పచ్చదనం పెంపొందించడం వలన పర్యావరణ సమతుల్యాన్ని సాధించడానికి వీలవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు వారి వారి గ్రామాల్లో, ఇళ్ళ వద్ద కూడా మొక్కలను నాటడం అలవర్చుకోవాలని కోరారు. మొక్కలను నాటడంతో పాటు వాటిని విధిగా పరిరక్షించుకోవాలని సూచించారు. అనంతరం వర్శిటీ బోధన, బోధనేతర సిబ్బంది మొక్కలను నాటి వాటికి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య శ్రీనివాసకుమార్, వర్శిటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.భాస్కర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.అనిల్‌కుమార్‌రెడ్డి, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.





Prof. T. Anuradha, Vice-Chancellor I/c plants saplings on the Occasion of 71st Vana Mahothsavam at Dravidian University





Prof. N. Susheela, Registrar I/c - plants saplings on the Occasion of 71st Vana Mahothsavam at Dravidian University



ద్రవిడ వర్సిటీలో మొక్కలు నాటుతున్న వీసీ అనూరాధ

### ద్రవిడ వర్సిటీలో వనమహోత్సవం

కుప్పం: ద్రవిడ విశ్వవిద్యాలయంలో బుధవారం జగనన్న పచ్చతోరణంలో భాగంగా మొక్కలు నాటారు. వర్సిటీ టీచింగ్ క్వార్టర్స్ వెనుకవైపు స్థలంలో ఇన్‌చార్జ్ వీసీ ఆచార్య అనూరాధ, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య సుశీల మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ఇంజినీర్ భాస్కర్, డిప్యూటీ ఇంజినీర్ అనిల్‌కుమార్‌రెడ్డి, పీఆర్వో డాక్టర్ మురళీకృష్ణారెడ్డి, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి
Thu, 23 July 2020
https://epaper.sakshi.com/c/53692290